అర్చకుడు: పూజల పనేగాని ఒక్కమాట కూడ పడదములేదు స్త్రీపాత్రలో.

[వెంకయ్య సుబ్బయ్య అను ఇద్దరు యాత్రికులు ప్రవేశింతురు.]

సుబ్బయ్య: [దేవాలయ స్తంభములు చెక్కిన విశేషములు చూచు చుండును.]

వెంకయ్య: ఓరెరె, శెభాశమా, యిక్కనూడు దేవుణ్ణి. బుద్ధి, బుద్ధి. [చెంపలు వేసికొని] మనకా యింటికాడ కూర్చుంటే వస్తాయి దేవళాల్లో కూడాను. దేవుణ్ణి సేవించు.

సుబ్బ: ఆ–శేవించానుగా మరి. దూరాపుకొండలు నునుప న్నాయి పెద్దోళ్ళు. ఈసంగానికా మరి నన్ను గోదారినుంచి వంగోలిగా చెప్పి యింతదూరం లాక్కొచ్చావు? ఇంతదూరం వచ్చాంగా యెంతో పెద్ద గాలిగోపురం వుంటుందో అని ఆశపడ్డాను. శ్రీరంగం దేవళంలో నాగటి వంతుకూడా లేదు. దాని తస్సాదియ ఆస్తంబాలకేసి చూస్తే తలగుద్ద కిందపడ్డాది. యెంకయ్యా, యీచిత్రం చూశావా? ఇంత జగద్విఖ్యాతంగా తిరునాళ్ళు జరుగుతుందే ఒక్క జంత్రీజంతర పెట్టె కూడా లేదు. ఒక్క రంకలరాట్నమైనా లేదు. ఆదేంసూశావు, ఒక్క సుట్టంగోవ్వాకు అంగడికూడా లేదు.

వెంక: ఆ, ఛేస్, మాబాగా శెప్పావురా సుబ్బన్నా! ఎంత పెద్దగాలిగోపురం వుంటే అంత పెద్ద మహాత్మ్యం గల దేవుడుంటాడానేం? ఇక్కడ మహత్తెమంతా ఆ మీరాబాయమ్మగారిదే. అందుకోసమే దేశ దేశాలనుంచి జనం తేరుమోకు తీశినట్లై వస్తుంటారు. ఒక్కసారి ఆతల్లి పాటవింటే మనజన్మం తరిస్తుందంట. ఆమె యీ పట్నమేలే రాణాగారి పట్టపుదేవంటారు.

మీరా: చలను, చలను. మీరు తెచ్చిన పూజాద్రవ్యములను ఈ లీలావిగ్రహము పాదముల కడనుంచుడు. భక్తిమై త్తిన పవిత్రమానవుడు ను దేవుని పూజించుటకు అర్హుడు. అందఱును సృష్టికర్తయెదుట సమానులము. మధ్యవర్తులతో నవసరము లేదు.

[అందఱును అట్లుచేయుదురు.]

అర్చ: [కోపము దిగ్రమింగుచు] మీరు స్వంతగా పూజించుకొంటే పూజించుకొన్నారుగాని, మాభాగం కొంచెమిప్పిస్తేను సర్వఫలాలు తృణం ఫణం ఈబుట్టలో పడవేయండి. [బుట్ట చూపును.]

[కొందఱు అట్లుచేయుదురు.]

మీరా: [భక్తిపారవశ్యమున పాడును.]

[అందఱును ఆనందపరవశులగుదురు. అర్చకునకుగూడ భక్తి కలిగి మీరాబాయికి నమస్కరించును.]

మీరా: హే కృష్ణా, భక్తజనహృత్పద్మనివాసినా.

[ధ్యాననిమగ్నయగును; సుశీల ఆమెను పడనీయక పట్టుకొనియుండును.]

తాన్: మిత్రమా, నేఁడు గాయకసార్వభౌముడను గాను. నాగర్వము నేలగలిసినది. నాగాన నైపుణ్యము తృణప్రాయమైనది. మీరాబాయి బ్రతికియున్నంతవఱకు లోకమున పతియున్నను గాయకసార్వభౌములు లేరు. ఆహా! అక్బరు చక్రవర్తియే ఈభక్తురాలి గానము విన్న—

ఇతరు: చక్రవర్తి బిచ్చగాఁడగును. కృష్ణమందిరమె వాసగృహమగును.

[మీరాబాయి మెల్లగా కన్నులెత్తిపాడుచు కదలును;
అర్చకుఁడు తప్ప అందఱును ఆమెననుసరింతురు.]

[తెరజారును.]

హైందవ తురుష్క పారసీ మతాణులకును
వేరువారననేల? యీ విశ్వమునకు
దేవుఁ డొకఁడను సత్యంబుఁ దెలియలేక
మతము పేరటఁ బోరాట మందు జనము.

అక్బ: మీరాబాయి జ్ఞానప్రదీప మీ మార్గాంధకారమును తొలఁగింపఁగలదు.

తాన్: మహమ్మదీయుల కంటెఁ బడిన కలకాంతలు రాణీ వాసమునకు తగరని రాజపుత్రుల మతము. అందులో కుంభ రాణా మిక్కిలి యభిమానవంతుఁడు.

అక్బ: మనయుద్దేశము దుష్టముగాదు. ఆమె హృదయ హోమ కుండమునుండి జ్ఞానవిస్ఫులింగ మొక్కటైన వెలువడిక మన మనఃపథముల జ్యోతిర్మయము చేయవచ్చును.

తాన్: మీచిత్తము. కనుక నీయుద్యమమున ఐక్యమొందునా?

అక్బ: ఇది మన యిరువురిని దాఁటి పోని రహస్యము.

తాన్: మీ ప్రయాణమునకు కారణము ?

అక్బ: ఆ సంగతి నాకు వదలుము. మనము హిందూ యాత్రికులమయ్యెదము. వలసిన యేర్పాటులు గూఢముగ కావింపుము.

తాన్: మాటాడఁ జాలను.

అక్బ: సంశయింపకుము. దైవము మనకు తోడ్పడును.

తాన్: ఆజ్ఞ యగుఁగాక ! సెలవు. [నిష్క్రమించును.]

అక్బ: నా జీవిత కావ్యమునందు క్రొత్త అధ్యాయము ప్రారంభమైనది. [హుక్కా త్రాగుచు ఆలోచించుచుండును.]

[తెరజారును]

సముద్రేశములు అపరాధ కళంకమును తుడిచి వేయఁజాలవు. ఇఁక నేను బూటకపు సమాధానముల నమ్మను. ఇదివఱకు నా యనుమానము నిర్హేతుకమని తలఁచి యుంటిని. సందేహ వశంవదుఁడనైన నా యభిప్రాయము సత్యాగ్రొక్కి నిష్పక్షపాత బుద్ధితో అన్యూనిత విషయ పరిశీలనము గావించితిని ఇప్పుడంతయు స్పష్టమైనది.

శ్యామ: ప్రథమ విచారణయందు దోషములని తేలినవి కొన్ని పునర్విచారణయందు నిర్దోషములని నిరూపింపఁబడవచ్చును. మహిమాన్వితమైన యీ యాకాశము ఒక్కపెట్టున మేఘనిర్ముక్త మగుటలేదా?

రాణా: మీ కవితా ప్రియత్వము మన్నింపఁ దగినది.

శ్యామ: దేవరవారు నామనవిని తుదివఱకు చిత్తగింపుఁడు:— అప్పుడు పరిత్యక్త మాలు వేసమున మన యంతఃపురము జొచ్చినది నిశ్చయము. అది అంతఃపురధర్మమునకు కేవలము విరుద్ధము.

మాధ: నింద్యమును.

శ్యామ: నింద్యమే, కాని!—

రాణా: [విసుగుతో] కాని, యేమి?

శ్యామ: కొంచెము ఓర్పు వహింపుఁడు.

రాణా: నిరర్థక కాలయాపనము!

శ్యామ: అయినను ఇప్పటి కార్యక్షేత్రము ముఖ్యము. మనవింపఁ దగిన విషయము. రాణిగారు సర్వభోగములఁ బరిత్యజించి, వైరాగ్యమూని నిరంతరము శ్రీకృష్ణపరధ్యాన పరాయణయై కాలము గడుపుచున్నది. ఆమె భక్తురాలను కీర్తి దేశమంతట వ్యాపించియున్నది. ఆమెను దర్శించుటకు వేనవేలు భక్తులు వచ్చుచుందురు.

రాణా: ఇంతకు మీ మాటలలో స్ఫురించున దేమనఁగా, మీ రాణి యొక లోకాతీతమైన పవిత్రురాలు, అప్పుడు లోకాతీతుఁడైన పరమభాగవ

